ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి

శనివారం, ఫిబ్రవరి 14, 2026 | పేజీలు: 6

## కామారెడ్డి మున్సిపల్ చైర్మన్
# పీఠం ఎవరికి?

- ప్రధాన పార్టీలు సైతం వాడి వేడి
- 49 స్థానాలు
- అత్యధిక సీట్లు కాంగ్రెస్
- మెజార్టీ కి మద్దతు లేదు
- చక్రం తిప్పుతున్న బడా నేతలు
- అధికారంలో లేని బిఆర్ఎస్ కీలకం

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ పదవి బిసి జనరల్ మహిళ కు



కేటాయించబడింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన పిదప ప్రధాన కీలకమైన పార్టీలను టెన్షన్ పెట్టిన సందర్భం కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో వాడివిడిగా ప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు ఉత్కంఠగా చివరి వరకు కొనసాగిన ఫలితాలలో ఎవరికి అధికార పీఠం దక్కుతుందో అని ఆశ్చర్యానికి గురి చేసిన సందర్భం. ప్రస్తుతం కామారెడ్డి ఇలాకలో స్థానిక పోరులో సర్పంచుల ను కైవసం చేసుకున్న ప్రభుత్వమని పుర పోరులో ఎదురు లేదు ఖచ్చితంగా గెలుపు వైపే దూసకపోతున్నాం అని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే అయితే కామారెడ్డి లో ఒక ఉత్కంఠ మొదలైంది. 49 స్థానాలకు గాను ఎన్నికలు నిర్వహించగా ఎన్నికల ఫలితాలు సాయంత్రం పూర్తవగా పీఠం వైపు అందరి చూపు అదే అధికార పీఠం మున్సిపల్ ఎన్నికలలో ప్రధాన పార్టీలు ఎన్నికల బరిలో హోరాహోరీగా ఎన్నికలు జరిగినా రిసల్ట్ ఎవరికి




## ఆర్మూర్ మున్సిపల్
# కాంగ్రెస్ కైవసం

-అధికార కాంగ్రెస్ పార్టీకే ప్రజల మొగ్గు
-చైర్మెన్ పదవి రెసులో అనాలుగురు !
-అధికార పార్టీ సిల్డ్ కవర్ ఎవరికీ దక్కునో?
-మ్యాజిక్ ఫిగర్ దక్కించుకున్న కాంగ్రెస్




## ప్రేమకు ప్రతీక
# వాలెంటైన్స్ డే



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

ఫిబ్రవరి 14 -- ప్రేమను వ్యక్తపరచుకునే,అనుబంధాల ను మరింత బలపరిచే రోజు. ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వాలెంటైన్స్ డేను ఉత్సాహంగాజరుపుకుంటారు. ప్రేమికులు మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, గురువులు, సహచరులు ప్రతి ఒక్కరికి ప్రేమాభిమానాలు తెలియజేసే రోజు ఇదిగా మారింది.

**వాలెంటైన్స్ డే ఆవిర్భావం - ఒక చరిత్ర**

వాలెంటైన్స్ డే పేరు సైంట్ వాలెంటైన్ గారి పేరుమీద వచ్చింది.

# కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి?

వారి గెలుపు పై ధీమా వ్యక్తం చేసిన సందర్భం తెరపై ఆశ్చర్యానికి గురి చేసిన సందర్భంతెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ మున్సిపల్ ఎన్నికలలో ప్రతిచోట కాంగ్రెస్ పీఠం దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేసింది. కానీ కామారెడ్డిలో ట్విస్ట్ హంగ్ ఏర్పడింది అని చెప్పవచ్చు..? వాస్తవంగా మున్సిపల్ బరిలో హోరాహోరీగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పార్టీ కౌన్సిలర్లు 19 గెలుపొందగా, బిజెపి తనదైన శైలిలో విజయోత్సవం వైపు దూసుకుపోయి 16 కౌన్సిలర్ లను గెలుపొందగా, ఇదే దిశలో బిఆర్ఎస్ 11 స్థానాలను కైవసం చేసుకుంది. ఇతరులు స్వతంత్ర అభ్యర్థులు మూడు స్థానాలను గెలుపొందగా ప్రస్తుతం కామారెడ్డిలో అధికార పీఠంపై ఉత్కంఠ మొదలైంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం 49 స్థానాలకు గాను 25 స్థానాల పైబడి మద్దతు చూపిన అభ్యర్థి మాత్రమే అధికార పీఠాన్ని చేజిక్కించుకుంటారు. అయితే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ 19 కి గాను పూర్తిగా మద్దతు లేక, ఇదే విషయమై కేంద్ర ప్రభుత్వం బీజేపీ అధికారంలో ఉండగా కామారెడ్డి లోకల్ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో 16 స్థానాలు కైవసం ఈ రెండు పార్టీలు హోరాహోరీగా ఉండగడంతో పూర్తి మద్దతు కొరకు బిఆర్ఎస్ గెలుపొందిన 11 స్థానాలు కచ్చితంగా అవసరమై ఉంటాయి.? ఇందువలన కామారెడ్డిలో హంగు ఏర్పడింది. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేసినప్పటికీ చైర్మన్ పీఠం కోసం పూర్తి మద్దతు కోరడం కోసం రహస్య మంత్రాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయా ప్రధాన పార్టీల సభ్యులు నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లు అందరూ ఎవరికి వారే వాళ్ళ ఆదిష్టానం మేరకు చర్చలు జరుపుతున్నారని సమాచారం. చివరికి ఎవరికి ఎవరు త్యాగం చేసిన అధికార పీఠం మాత్రం బిజెపి చేజిక్కించుకుంటుందని కామారెడ్డిలో ఓ చర్చనీయాంశంగా మారిన వైనం బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

ఆర్మూర్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు గాను మొత్తం ఓటర్ల సంఖ్య 63వేల972 ఓటర్లకు గాను 43వేల499 ఓట్లు పోలయ్యాయి. 68 %శాతం ఓటింగ్ నమోదు అయింది ఫలితాలు ఇలా ఉన్నాయి

కాంగ్రెస్. :19
బిజెపి. :8
టిఆర్ఎస్. :5
ఇండిపెండెంట్ . :3
ఎం ఐ ఎం 1

మొత్తం 36వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు

1.వార్డ్ఇండిపెండెంట్ సూరయ్య ఫాతిమా.
2 వార్డు కాంగ్రెస్ జగన్నాథ్ నాగేంద్ర
3 వార్డు బిజెపి యామాద్రి కవిత
4 వ వార్డ్ కాంగ్రెస్ సర్పెల్లసృజన్
5వ వార్డ్ కాంగ్రెస్ బండారి శాల గీత
6వ వార్డ్ కాంగ్రెస్ షేర్ల మమత
7 వ వార్డ్ బిజెపి ప్రశాంత్ కుమార్
8 వ వార్డ్ బిఆర్ఎస్ డిచ్పల్లి శారద
9 వ వార్డ్ బిజెపి పోచంపాడు శ్రీనివాస్
10 వ వార్డ్ బిఆర్ఎస్ నయీమ్
11 వ వార్డ్ కాంగ్రెస్ కాటిపల్లి వెంకటరెడ్డి
12.వ వార్డ్ కాంగ్రెస్ తాటి నీలిమ
13 వ వార్డ్ కాంగ్రెస్ కోడిగెల మల్లయ్య
14 వ వార్డ్ కాంగ్రెస్ షేక్ సైఫ్ సోను
15 వ వార్డ్ కాంగ్రెస్ గోనే లహరి
16 వ వార్డ్ బిజెపి దొండి కవిత
17 వ వార్డ్ బిఆర్ఎస్ రెహమాత్ ఉన్నిసా
18 వ వార్డ్ బిజెపి చెంచు శ్రావణ్ కుమార్
19 వ వార్డ్ దియాఅగర్వాల్ ఇండిపెండెంట్
20 వ వార్డ్ కాంగ్రెస్ అరిఫా ఖనం
21 వ వార్డ్ బి జె పి,బొల్లం అనూష
22 వ వార్డ్ ఎంఐఎం హర్షిది బేగం జహిర్,
23 వ వార్డ్ బిఆర్ఎస్ అన్నారపు నాగరాజు
24 వ వార్డ్ కాంగ్రెస్ మెడిదాల వెంకట్ గౌడ్
25 వ వార్డ్ కాంగ్రెస్ భూపేందర్ గుపాల
26 వ వార్డ్ కాంగ్రెస్ వన్నెల్ దాస్ శ్రీనివాస్
27 వ వార్డ్ సమీనా బేగం ఇండిపెండెంట్
28 వ వార్డ్ బిఆర్ఎస్ తాసిన్ నాజియా
29 వ వార్డ్ కాంగ్రెస్ బతనాసే తిరుమల
30 వ వార్డ్ బిఆర్ఎస్,గుంజాలపృథ్వీరాజ్
31 వ వార్డ్ కాంగ్రెస్, బొప్పెన గంగా ప్రసాద్
32 వ వార్డ్ బిజెపి. బోచ్కర్ శ్రీనివాస్
33 వ వార్డ్ కాంగ్రెస్.బోడ మీది రాణి
34 వ వార్డ్ కాంగ్రెస్.నర్సే నవీన్
35 వ వార్డ్ కాంగ్రెస్.సడక్ వినోద్
36 వ వార్డ్ కాంగ్రెస్,భారద్ గంగమణిలు

గెలుపొందారు.మున్సిపల్ చైర్మెన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసు కొని మున్సిపల్ కార్యాలయంపై కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు ప్రజలు 19 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొని అధికారంశీ లోఉన్న పార్టీకి మద్దతిచ్చారు.

**ఓటమి పాలైన హేమ హేమీలు**


మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పదవి కొనసాగుతున్నారు.తన సతీమణి శ్రీదేవిని బరిలో నిలిపి గెలిపించుకొని చైర్పర్సన్ అభ్యర్థిగా ముందు వరుసలో ఉంటున్నానని ప్రజలకు నమ్మ పలికారు. బిజెపి పార్టీ 17 వ వార్డులో వార్డ్ అభ్యర్థిని నిలపకుండా మద్దతు పలికిన. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మట్టుకరిపించి బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో ఎన్నుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అవాక్కయ్యారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

**చైర్ పర్సన్ ఆశించిన కౌన్సిలర్లు ఓటమి**

మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఏ బి శ్రీదేవి. 18 వ వార్డు అభ్యర్థి సంగీత. 19 వ వార్డ్ అభ్యర్థి జ్యోతి రెడ్డి.3 వ కౌన్సిలర్ అభ్యర్థి ఎం విజయ లు ఓటమి పాలయ్యరూ. మున్సిపల్ జనరల్ మహిళ అభ్యర్థికి చైర్ పర్సన్ గా అవకాశం రావడం వల్ల నూతన మహిళా అభ్యర్థులకే అవకాశం ఉంది

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం


### ఎమ్మెల్యే వేముల



**భీంగల్ : ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి**

భీంగల్ మున్సిపల్ రెండో విడత సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మీడియా కు ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయం కొరకు కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. గెలుపునకు పొంగి పోకుండా, ఓటమికి కుంగి పోకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు. ఓటమి చెందినప్పటికి ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఎప్పటికి ప్రజలతో కలిసి పని చేస్తూ సమస్యల పరిష్కారం కొరకు పార్టీ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసం నిల బెట్టుకుని పారదర్శకంగా పని చేస్తారని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఫిబ్రవరి 14 ను 'కౌహగ్ డే' గా జరుపుకోవాలి



**రామారెడ్డి ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం. ప్రేమను వ్యక్తపరిచేందుకు అనువైన రోజు అని ప్రేమికులు భావించే రోజు. అయితే ఈ వాలెంటైన్స్ డేను కాస్త విభిన్నంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. ఎలా జరుపుకోవాలంటే,ప్రేమికుల దినోత్సవ సందడి మొదలైంది. వన్ సైడ్ లవర్స్ ప్రపోజ్ చేసేందుకు రెడీ అవుతుండగా,ఇప్పటికే ప్రేమలో ఉన్న జంటలు తమ లవర్స్‌కు డిఫరెంట్ గిఫ్ట్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే లవర్స్ డేను డిఫరెంట్‌గా జరుపుకోవాలని యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యుబిఐ) విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలని దేశ ప్రజలను కోరింది. ఆవును కౌగిలించుకుని మూగజీవాల పట్ల ప్రేమను వ్యక్తం చేయడం వలన పాజిటివ్ ఎనర్జీ మానసిక ఆనందం కలుగుతాయని భారతీయ సనాతన ధర్మానికి గోవులు వెన్నుముకని గోమాతను కామదేవు గా పిలుస్తారు. అని సూచించింది.

## గురుదేవ్ జాతరకు బయలుదేరే మార్గమధ్యంలో భక్తులకు దర్శనం ఇచ్చిన చందన్ సింగ్ మహారాజ్

**గాంధారి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని బీర్మల్ తండా గురుదేవ్ సాయబ్ జాతరకు శు క్రవారం బయలుదేరిన సందర్భంగా చందన్ సింగ్ మహారాజ్ గాంధారి మండల కేంద్రంలో ఉన్న ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో దీపం వెలిగించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని ప్రార్థించారు. అలాగే తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మహారాజ్‌తో పాటు ఏబీబీవీఎస్ మండల అధ్యక్షుడు బొట్టు మోతీరామ్, లబానా మండల యువజన అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, డీలర్ రాథోడ్ హేమ్ సింగ్, ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమకు ప్రతీక వాలెంటైన్స్ డే

రోమన్ చక్రవర్తి క్లాడియస్ యువ సైనికులు పెళ్లి చేసుకోవడం నిషేధించిన కాలంలో, ప్రేమికుల వివాహాలను రహస్యంగా నిర్వహించినందుకు సెంట్ వాలెంటైన్‌ను శిక్షించారని చరిత్ర చెబుతోంది. ప్రేమకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఫిబ్రవరి 14ను ప్రేమ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**ప్రేమకు కొత్త అర్థాలు**

మునుపటి కాలంలో ఈ రోజు ప్రేమికులకే పరిమితమై ఉండేది. కానీ ఇప్పుడు ఈ రోజు---తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత స్నేహితుల పట్ల ఆప్యాయతగురువుల పట్ల గౌరవంసమాజానికి సేవ చేయాలనే సంకల్పంవంటి అనేక కోణాలను సంతరించుకుంది. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.ప్రత్యేకంగా యువత ఈ రోజును ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటోంది. కాలేజీలు, పార్కులు, కేఫేలు, షాపింగ్ మాల్స్ ఎర్ర రంగు అలంకరణలతో కళకళలాడుతున్నాయి.

ఎర్ర గులాబీలు, చాక్లెట్లు, గ్రీటింగ్ కార్డులు, చిన్న చిన్న బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రేమ సందేశాలు, ప్రత్యేక పోస్టులు వైరల్ అవుతున్నాయి.

**వ్యాపార రంగానికి ఊతం**

వాలెంటైన్స్ డే సందర్భంగా పూల దుకాణాలు, గిఫ్ట్ షాపులు, బేకరీలు, హోటళ్ల ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఎర్ర గులాబీలకు భారీ డిమాండ్ ఉంటుంది. కొన్నిచోట్ల పూల ధరలు కూడా పెరుగుతాయి.రెస్టారెంట్లు ప్రత్యేక కపుల్ ఆఫర్లు, ప్రత్యేక డిన్నర్ ప్యాకేజీలు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి.

**ప్రేమ -- సమాజానికి అవసరం**

ప్రపంచంలో వివిధ సమస్యలు, విభేదాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రేమ, పరస్పర గౌరవం, సహనం ఉంటే సమాజం శాంతియుతంగా ఉంటుంది. వాలెంటైన్స్ డే మనకు ఈ సందేశాన్ని గుర్తు చేస్తుంది. ప్రేమ అనేది కేవలం ఇద్దరి మధ్యే కాకుండా -- కుటుంబం, సమాజం, దేశం పట్ల ఉన్న అనుబంధం కూడా.

**గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు**

ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటోంది. కొంతమంది యువకులు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రేమను సమాజానికి అంకితం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేమ సందేశాన్ని పంచుతున్నారు. ప్రేమ అనేది మనసుకు ఆనందాన్ని ఇచ్చే అమూల్యమైన భావం. ప్రేమతో మాట్లాడితే సమస్యలు తగ్గుతాయి, విభేదాలు కరుగుతాయి.

ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన వ్యక్తులకు ప్రేమాభిమానాలు తెలియజేయాలి.

"ప్రేమే పరమధర్మం -- ప్రేమే జీవన సారం" అనే సందేశంతో ఫిబ్రవరి 14 ప్రత్యేకంగా నిలుస్తోంది.

# రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యులుగా చేరాలి

**సదాశివనగర్ ఫిబ్రవరి (13 ప్రజాజ్యోతి)**

రైతులు 2 వేల రూపాయలు వాటాగా చెల్లించి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఓ)లో సభ్యత్వం తీసుకొని ఆర్థిక ప్రయోజనాల పొందాలని జిల్లా సహకార శాఖ అధికారులు రాంమోహన్ సూచించారు. సదాశివనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివనగర్ రైతు వేదికలో ఎఫ్‌పిఓ అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

రైతులలో ఒక్కరుగా చేయలేని ఏదైనా పనిని కొంత మంది రైతులు కలిసి సమిష్టి ప్రయోజనాల కొరకు వారు ఉత్పత్తి చేసే పంటలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రైతు ఉత్పత్తి దారుల సంఘాలు గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనుటకు వేదికగా సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా బలోపేతం కావచ్చని అన్నారు. వ్యాపార సామర్థ్య పెంపుదల, వ్యాపారం చేయుటకు ఉన్న అవకాశాలు, ఎక్కడైతే మార్కెట్ అవసరాలు ఉన్నాయో వాటిని పంపడానికి అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న , అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.




లక్ష్మణ్, ఏఎంసి డైరెక్ట్ ఏ. సురేష్,సంఘ మాజీ అధ్యక్షులు వి. కమలాకర్ రావు, సెక్రటరీ విగ్నేష్ గౌడ్, మాజీ డైరెక్టర్లు వి. రాజిరెడ్డి, కె.బాబయ్య, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరుగురి హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**ప్రధాన నిందితుడికి ఉరిశిక్ష, ఇద్దరికి జీవిత ఖైదు**

**కేసు నమోదు నుంచి తీర్పు వరకు పోలీసుల నిరంతర పర్యవేక్షణ ఫలితమే ఈ కఠిన శిక్షలు**

**పోలీసుల పట్టుదలకు నిదర్శనం -- బాధిత కుటుంబానికి అందిన న్యాయం**

**దర్యాప్తు అధికారులను, కోర్టు అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర**



సదాశివనగర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)

నేరం ఎంతటి కిరాతకమైనా, నేరస్తుడు ఎంతటి మాయగాడైనా.. చట్టం చేతులకు చిక్కక తప్పదని పోలీసులు మరోసారి నిరూపించారు. ఆరుగురిని బలిగొన్న అమానుష ఘటనలో, ఆస్తి కోసం సొంత స్నేహితుడి కుటుంబాన్నే అంతం చేసిన ప్రధాన నిందితుడికి 'ఉరిశిక్ష', మరో ఇద్దరికి 'జీవిత ఖైదు' పడటం సామాన్య ప్రజలకు న్యాయంపై మరింత నమ్మకాన్ని కలిగించింది. ఒక చిన్న క్లూ నుంచి ఉరిశిక్ష పడే వరకు పోలీసులు చేసిన నిరంతర పర్యవేక్షణ, పకడ్బందీ దర్యాప్తు.. నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టించేలా నిలిచింది.

కేసు వివరాల్లోకి వెళ్తే..

తేదీ 13.12.2023 అర్ధరాత్రి సమయంలో సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులోని పద్మజీవాడి ఎక్స్ రోడ్ నుండి గాంధారి వెళ్లే రోడ్డు పక్కన సుమారు 20 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మహిళ శవం దహనం చేయబడిన స్థితిలో కనిపించింది. దీనిపై ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి అక్కడ పడవేసినట్లు గుర్తించి, ఇటీ విషయంలో భూంపల్లి గ్రామస్తుడు మొగ్గం రాజేంధర్ సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

కామారెడ్డి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లతో రెండు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరా ఫుటేజీలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించగా, సంఘటన జరిగిన రోజున అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ వైపు నుండి గాంధారి ఎక్స్ రోడ్ వైపు వెళ్తున్న ఒక ఆర్టిగా కారు గుర్తించబడింది. వాహనం నంబర్ ఆధారంగా లోతుగా దర్యాప్తు చేయగా, ఆ కారును అద్దెకు తీసుకున్న మెడిద ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా కేసు పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి.

దర్యాప్తులో మెడిద ప్రశాంత్ తన స్నేహితుడు పూణ ప్రసాద్ పేరుపై ఉన్న ఇంటిని తన పేరుకు రిజిస్ట్రేషన్ చేయించుకుని లోన్ ఇప్పిస్తానని నమ్మబలికి, తరువాత లోన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసినట్లు తేలింది. దీనిపై పూణ ప్రసాద్ డబ్బులు మరియు లోన్ విషయమై ప్రశాంత్‌ను నిలదీయడంతో, అతడిని మరియు అతని కుటుంబ సభ్యులందరినీ హత్య చేయాలని ప్రశాంత్ కుట్ర పన్నాడు. ఈ విషయాన్ని తన తమ్ముడు మెడిద తేజ కిరణ్ మరియు గుగులోత్ విష్ణుతో పంచుకోగా, విష్ణు తనతోపాటు బారోత్ వంశీకృష్ణను కూడా తీసుకుని వచ్చాడు.

హత్యల వివరాలు

29.11.2023: పూణ ప్రసాద్‌ను మాక్లూర్ శివారులోని అడవిలోకి తీసుకెళ్లి మెడిద ప్రశాంత్, గుగులోత్ విష్ణు, బారోత్ వంశీకృష్ణ, మెడిద తేజ కిరణ్ కలిసి హత్య చేసి అక్కడే గుంత తవ్వి పూడ్చివేశారు.

30.11.2023: ప్రసాద్ భార్య రమణి అలియాస్ సాన్వికను కారులో మెడకు తాడు బిగించి హత్య చేసి, శవాన్ని బాసర బ్రిడ్జ్ నుండి నీటిలో పడేశారు.

తరువాత ప్రసాద్ చిన్న చెల్లెలు శ్రావణిని మాచారెడ్డి వద్ద కారులో తీసుకెళ్లి చేగుంట శివారులో మెడకు తాడు బిగించి హత్య చేసి, శవంపై పెట్రోల్ పోసి దహనం చేశారు.

05.12.2023 ప్రసాద్ కవల పిల్లలు చైత్రికా, చేత్రికలను కారులో తీసుకెళ్లి తాడుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసి, శవాలను సోన్ బాసర సమీపంలోని బ్రిడ్జ్ నుండి పడవేశారు.

13.12.2023 ప్రసాద్ పెద్ద చెల్లెలు స్వప్నను హత్య చేసి, సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో శవంపై పెట్రోల్ పోసి దహనం చేశారు. ఈ హత్య కేసు ఛేదనతో మిగతా ఐదు హత్యలు వెలుగులోకి వచ్చాయి.దర్యాప్తులో పూణ ప్రసాద్‌కు చెందిన ఆస్తిని పూర్తిగా కాజేయాలనే ఉద్దేశంతో ప్రసాద్, అతని భార్య, ఇద్దరు చెల్లెళ్లు మరియు కవల పిల్లలను హత్య చేసినట్లు తేలింది.ఈ వరుస హత్యల కేసులో నిందితులు మెడిద ప్రశాంత్, గుగులోత్ విష్ణు, మెడిద ఒడ్డెమ్మలను సీఐ రామన్ అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. అనంతరం సదాశివనగర్ సీఐ బి.సంతోష్ కుమార్ సాక్షులను విచారించి, పక్కా సాక్షాధారాలను సేకరించి దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని కోర్టులో దాఖలు చేశారు.

అరుగురిని హత్య చేసిన ఈ కేసులో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా కేసు విచారణను పర్యవేక్షిస్తూ, దర్యాప్తు అధికారులకు సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు యెల్లారెడ్డి డిఎస్పి లకు తగు సూచనలు అందించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్. వర ప్రసాద్ సాక్ష్యాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో శిక్ష విధించారు:

మెడిద ప్రశాంత్ (ూా-1)కు: ఉరిశిక్ష మరియు రూ.8,000 జరిమానా,

మరో ఇద్దరు నిందితులు గుగులోత్ విష్ణు, మెడిద ఒడ్డెమ్మలకు జీవిత ఖైదు, మరియు ఒక్కొక్కరికి రూ.8,000 జరిమానా విధించారు.

(ఈ కేసులో పాలుపంచుకున్న మరో ఇద్దరు నిందితులు నేరం జరిగిన సమయానికి మైనర్లు (జువైనల్స్) కావడంతో, వారిపై జువైనల్ కోర్టులో విచారణ కొనసాగుతోంది.)

కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన ప్రస్తుత సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సంతోష్ కుమార్, సీఐ రామన్ (అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్), సదాశివనగర్ యస్ఐ పుష్పరాజ్, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నిమ్మ దామోదర్ రెడ్డి, దేవుని సూర్య ప్రసాద్, టి. రాజగోపాల్‌లతో పాటు, కోర్టు లైజన్ ఆఫీసర్ రామేశ్వర్ రెడ్డి, కోర్టు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ బాలచంద్రం (కానిస్టేబుల్), అశోక్ హెడ్ కానిస్టేబుల్, జానకిరామ్ కానిస్టేబుల్ లను ఎస్పీ అభినందించారు.

# ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠం కాంగ్రెస్‌దే...

**10 స్థానాల్లో భారీ విజయం**















నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠం అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 10 వార్డులను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని తమ సొంతం చేసుకుంది.ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను 10 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయభేరి మోగించి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండాను నిలబెట్టింది.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13**

బీబీపేట మండల కేంద్రంలో తేదీ 11.02.2026 బుధవారం రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బీబీపేట గ్రామానికి చెందిన మద్దూరి దేవరాజు తండ్రి కిష్టయ్య, వయసు 35 సంవత్సరాలు, కులము చాకలి వృత్తి కులవృత్తి గాను తన భార్య మరియు ముగ్గురు పిల్లలతో కలిసి బీబీపేట గ్రామ చెరువు వద్దకు పోయి అక్కడ వారు బట్టలను ఉతుక్కొని తర్వాత మృతుడు స్నానం చేసే క్రమంలో నీళ్లలో నుండి బయటకు అనగా ఒడ్డుకు వచ్చే క్రమంలో దమ్ము ఆగక ప్రమాదవశాత్తున నీళ్లలో మునిగిపోయి ఈరోజు తేదీ 13.02.2026 శుక్రవారం రోజున ఉదయం 6.30 గంటల ప్రాంతంలో చనిపోయి తేలి కనబడినాడు. ఇట్టి విషయంలో మృతుని భార్య మద్దూరి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు ఎం శంకరయ్య హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన కు పంపించడం జరిగింది.



# 15వ ఫైనాన్స్ నిధుల జాప్యం గ్రామాభివృద్ధిని కుంటుపెడుతోంది

## ప్రభుత్వం తక్షణమే స్పందించాలి కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ తీవ్ర ఆవేదన

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు జీవనాడిలాంటి 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు కామారెడ్డి జిల్లాకు ఇప్పటివరకు మంజూరు కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టి నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామపంచాయతీల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాకపోవడం ప్రజాప్రతినిధులను అవమానించే విధంగా ఉందన్నారు.

రాష్ట్రంలోని పక్క జిల్లాలకు ఇప్పటికే 15వ ఫైనాన్స్ నిధులు విడుదలై దాదాపు నెల రోజులకుపైగా గడిచిందని, కానీ కామారెడ్డి జిల్లా మాత్రం ఇంకా నిధుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం అన్యాయమని తెలిపారు. ఈ నిధుల జాప్యం ఎక్కడ జరుగుతోంది? ఎవరి నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతోందన్న విషయాన్ని జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

గత కొంతకాలంగా గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో గ్రామస్థాయిలో పాలన వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని, అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలతో సర్పంచ్‌లు బాధ్యతలు చేపట్టినప్పటికీ, నిధులు లేకపోవడం వల్ల గ్రామాల్లో కనీస అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలన సక్రమంగా సాగాలంటే నిధులు తప్పనిసరి అని స్పష్టం చేశారు.



గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మత్తులు, గ్రామ కార్యాలయాల నిర్వహణ వంటి అనేక కీలక పనులు 15వ ఫైనాన్స్ నిధులపై ఆధారపడి ఉంటాయని వివరించారు. నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, ఇప్పటికే చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే గ్రామపంచాయతీలపై అప్పుల భారం పెరుగుతోందని, సిబ్బందికి జీతాలు, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇది గ్రామస్థాయిలో అసంతృప్తిని పెంచుతోందని, ప్రజలలో ప్రభుత్వం పట్ల నమ్మకం దెబ్బతింటోందని అన్నారు. కావున గౌరవ జిల్లా కలెక్టర్ గారు, సంబంధిత ఉన్నతాధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 15వ ఫైనాన్స్ నిధులను కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు తక్షణమే విడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలకు సంబంధించిన ఇతర పెండింగ్ నిధులను కూడా ఆలస్యం లేకుండా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యాలను ఇకనైనా నివారించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చిందం మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల బలోపేతమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# కామారెడ్డి బల్దియా విజేతలు వీరే

**ప్రజా జ్యోతి కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 13**

కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ కలెక్టర్ ప్రాంగణంలోని కార్యాలయం సమీపంలోని ఏ ఎమ్ సీ గోదాంలో శుక్రవారం నిర్వహించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, మూడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, నాలుగవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి త హాసిన్ ఉన్నిసా, ఆరవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఫారిన్, ఎనిమిదో వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, పదవ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ శెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాడారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధు కృష్ణ, 27వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంటా లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్న గారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి కైరాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్ద బోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరు లో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు, వారికి కౌన్సిలర్ లు గా నియామక పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్లు అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు.... పార్టీ శ్రేణుల సంబరాలు...

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 10వార్డులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని,ఈ గెలుపు కేవలం రాజకీయ పార్టీ విజయం కాదని,ఇది ప్రజల ఆకాంక్షల విజయమని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పారదర్శక పాలన అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్‌కు ఓటు వేశారని ఎమ్మెల్యేపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ విజయానికి పునాది అని ఆయన స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల ఆడిన బూటకపు నాటకాలను ప్రజలు నమ్మలేరని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,సుధాకర్ నాగిరెడ్డిపేట్ గ్రామా సర్పంచ్ మన్నే వెంకటి,గోపాల్ పెట్,తాండూర్ ఉపసర్పంచులు గులాం హుస్సేన్,సన్నీ,నాయకులు నర్సింహారెడ్డి,సురేందర్ గౌడ్,ఆరిఫ్,బాబు,బండ బాబుశ్రీనివాస్,ఫారూఖ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



# బీర్కూర్ గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**బాన్సువాడ బీర్కూర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

బాన్స్వాడ మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగా 11 కౌన్సిలర్లతో మున్సిపాలిటీ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీర్కూరు గాంధీ చౌక్ కూడలిలో బాణ సంచాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబిలి బసవరాజ్ పటేల్ , యువ నాయకులు మియాపురం శశికాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు పెన్షన్స్ రైతు భరోసా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై ఓటు వేసి 90% మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీ పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీని కైవసం చేసుకుందన్నారు ఈ విజయంతో .కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యామ రాములు, యువ నాయకులు మియాపురం శశికాంత్, లింగ బలిజ లింగాయత్ అంబిలి బసవరాజ్ పటేల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇంగురాములు, ఉప ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, సీనియర్ నాయకులు సాహెబ్ రావు, ఆనంద్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొల్లి గాంధీ, మదునూర్ శంకర్, వార్డ్ మెంబర్లు అహ్మద్ కొరిమే రఘు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా రాష్ట్ర ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు

**గాంధారి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి ఆంగ్ల భాషపై ఆసక్తిని పెంపొందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ, మన రాష్ట్రంలో జన్మించిన సరోజినీ నాయుడు స్వాతంత్ర్య సమరయోధురాలిగా, ప్రముఖ రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాకుండా ఆంగ్ల సాహిత్య రంగంలోనూ విశేష కృషి చేసి గుర్తింపు పొందారని కొనియాడారు. మహాత్మా గాంధీ భారత కోకిలగా సంబోధించిన సరోజినీ నాయుడు జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు.ఆంగ్ల భాష ఉపాధ్యాయులు రాజా పండిత్, మల్లేష్, మన్సూర్, సంగీత మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యతను వివరించి ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో ప్రావీణ్యత సాధించాలని సూచించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని--విద్యార్థులు పాల్గొన్నారు.



# భూమిపై రాబందుల కన్ను

**- చింతకుంట బాబు రెడ్డికి ప్రభుత్వ సాయంగా**
**- 1975లో 3 ఎకరాల అసైన్మెంట్ భూమి**
**చింతమాను పల్లి శివార్లలో సర్వేనెంబర్ 195/35**
**- బాధితున్ని బెదిరిస్తున్న భూమాఫియా**
**- చెప్పులు అరిగేలా తిరిగిన కనికరించని అధికారులు**
**- ఆగని భూ బకాసురుల ఆగడాలు**
**- రికార్డుల్లో ఉన్నప్పటికీ అందని పాస్ బుక్**



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 13 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భూమిలేని నిరుపేదల కోసం 1975లో అప్పటి ప్రభుత్వం మూడు ఎకరాల అసైన్మెంట్ భూమిని ఇవ్వడం జరిగింది. జంగంపల్లి గ్రామానికి చెందిన చింతకుంట బాపురెడ్డికి మూడు ఎకరాల అసైన్మెంట్ భూమిని ఇవ్వగా, తధనంతరం ఆయన భార్య అంజమ్మ పేరు పైకి మార్చాడు. ఈ భూమి దోమకొండ మండలం చింతమానుపల్లి శివార్లలో గల సర్వేనెంబర్ 195/35 లో కలదు. ఆనాటి నుండి నేటి వరకు వ్యవసాయ పనుల కొరకు బాపురెడ్డి భూమివద్దకు వెళితే, చింతమాను పల్లి గ్రామానికి చెందిన చాకలి పోశయ్య, ం/శీ మైసయ్య, వడ్డే లక్ష్మయ్య ం/శీ ఎల్లయ్య లు బాపురెడ్డిని భూమి కావాలా ప్రాణాలు కావాలా అని బెదిరింపులకు గురి చేస్తున్నారని "ప్రజా జ్యోతి"తో తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అప్పటి ఆర్ ఐ నరేందర్ రెడ్డి కలుగజేసుకొని భూమి పోతే సంపాదిస్తావు,ప్రాణాలు పోతే కష్టం అని వారి పక్షాన మాట్లాడుతూ బెదిరింపులకు గురి చేశాడని కన్నీరు పెట్టుకున్నాడు. అప్పటి ఎమ్మార్వో రికార్డుల ప్రకారం అతనికి భూమి న్యాయబద్ధంగా ఉంది అని, కాబట్టి పాసుబుక్కు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన పట్టించుకోలేదన్నాడు. అర్థ శతాబ్దం నుండి నిజమైన పట్టాదారుడై ఉండి పాసుబుక్కు పొందలేదు అంటే మన అధికారులు ఎంత నిబద్ధతతో పనిచేస్తున్నారో అర్థం అవుతుంది. భూ బకాసురుల ప్రలోభాలకు తలొగ్గి వారు ఇచ్చే పైకం మైకం లో పడి నిజమైన లబ్ధిదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ఈ కథనంతోనైనా అధికారులు స్పందించి తనలాగా భూ బకాసారుల చేతిలో అన్యాయమైన వారికి న్యాయం జరిగేలా చూస్తారని చింతకుంట బాపురెడ్డి ఆశ భావం వ్యక్తం చేశాడు

# నాడు సర్పంచ్.. నేడు కౌన్సిలర్

## నిట్టు గంగాధర్ రావు రాజకీయ ప్రస్థానం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నిట్టు గంగాధర్ రావు అరుదైన విజయాన్ని అందుకున్నారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం, అంటే 2001లో సరంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు సేవలందించిన ఆయన, సుమారు రెండు దశాబ్దాల పైగా సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ప్రజాప్రతినిధిగా గెలుపొందారు. 2018లో సరంపల్లి గ్రామం కామారెడ్డి మున్సిపాలిటీలో విలీనమైన నేపథ్యంలో, తాజాగా జరిగిన 2026 మున్సిపల్ ఎన్నికల్లో ఆయన కౌన్సిలర్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు.గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా మారినా, కాలం ఎంత వేగంగా గడిచినా నిట్టు గంగాధర్ రావుపై ప్రజల్లో ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ఈ ఫలితం నిరూపించింది. నాడు సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి బాటలు వేసిన ఆయన, నేడు కౌన్సిలర్ హోదాలో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఒకప్పుడు సర్పంచ్‌గా పనిచేసిన నేత, పాతికేళ్ల తర్వాత అదే ప్రాంతం నుండి కౌన్సిలర్‌గా ఎన్నికవ్వడం కామారెడ్డి రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



## కార్యకర్త తల్లి అంత్యక్రియల్లో పాల్గొన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్



**గాంధారి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ప్రేమ్ సింగ్ నాయక్ తల్లి మరణించారు. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తండాకు చేరుకుని మృతదేహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు.అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి పార్టీ తరఫున పూర్తిస్థాయి సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**గాంధారి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**



సదాశివనగర్ మండలం లింగంపల్లి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గాంధారి మండలం సంగం తండాకు చెందిన ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై గాంధారికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో యువకునికి తలకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువకుడిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటేందుకు సై

**-ఆశయ సాధనలో పోరాడి గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక**

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 13 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలానికి చెందిన క్రీడాకారులు గత నెలలో నిర్వహించిన సీఎం కప్పు పోటీల్లో భాగంగా, మండల స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా స్థాయిలో సైతం సత్త చాటి, రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. మండలానికి చెందిన దేవుని భరత్ రాజ్ కు క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో రన్నింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం మండలానికి గర్వకారణం. ఈ ప్రతిభ తన ఒక్కడి వరకే పరిమితం కాకుండా తన తో ఉన్న విద్యార్థులను కూడా పదును పెడుతూ క్రీడల్లో రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాడు. వారిలో సాయి, రోహిత్, నిరీక్షణ,నందిని, స్పందన, శ్రీనిధి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి ప్రత్యేక గుర్తింపు తేవాలని పలువురు ఆకాంక్షించారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 13 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో పేదింటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా, శుక్రవారం ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సొంత ఇల్లు లేకుండా ఏ ఒక్కరు ఉండకూడదు అన్నది రాష్ట్ర ప్రభుత్వం కళ అన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, గ్రామ సర్పంచ్ గొల్ల అరుణ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ ఆశ రమేష్, పాలకవర్గ సభ్యులు, గొల్ల మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మందుబాబులకు షాక్

**- మద్యం తాగి వాహనాలు నడిపిన 146 మంది**
**- ఒక్కరోజు జైలు శిక్షతో పాటు, జరిమానా**
**- ఒక్క ఏమరపాటుతో జీవితాలు అగాధం**
**-ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 13 బిక్కనూరు (ప్రజాజ్యోతి) ఒక్క పొరపాటు జీవితాలనే చిన్నాభిన్నం చేస్తుందని, తాత్కాలిక ఆనందాలకు అలవాటు పడి మధ్యానికి బానిసలై కుటుంబాలను గురించి ఆలోచించకుండా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపైన కామారెడ్డి పోలీసు యంత్రాంగం కొరడా జూలిపించింది. శుక్రవారం జిల్లాలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ఒక్క రోజులోనే 146 మందుబాబులు పోలీసులకు చిక్కారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని పోలీసు అధికారులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. వారికి కోర్టు ఒకరోజు జైలు శిక్ష తోపాటు జరిమానాను విధించారు.

# ప్రజా తీర్పుతో టిఆర్ఎస్ ఔట్ అధికారంలోనికి కాంగ్రెస్

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13**

నిజామాబాద్ జిల్లా
భీంగల్ మున్సిపల్ లో విజేతలు వీరే
టీపీసీసీ చీఫ్ సొంత మండలం భీంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవస

నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం
1) ఆరేపల్లి శ్రీజ
2) పరస కుశలత
3) తోట సతీష్
6) బోదిరే నాగమణి
7) అంజుమ్
8) మమ్మారి సందీప్
10) సంటి లత
11) సంగ్య నాయక్ విజయం

సాధించి జయకేతనం ఎగురవేసింది. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సొంత మండలమైన భీంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ వార్డుల్లో విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విజయం ప్రజల ఆశయాల గెలుపు అని ఆయన పేర్కొన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. భీంగల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు.



పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన భీంగల్ ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింత విస్తరించిందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కట్టుదిట్టంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 22న గురుకుల గురుకుల ప్రవేశ పరీక్ష

## ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరూ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 13**

బిగురుకులాల డిసిఒ విజయ లలిత వెల్లడి

2026 – 2027 సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాలో 5 వ తరగతి ప్రవేశాలు మరియు ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన బ్యాక్ లాగ్ సీట్ల కొరకై జరుపబడే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ –ఫిబ్రవరి 22 తారీకు ఆదివారం రోజున 2026 నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులల పాఠశాలల డి సి ఓ శ్రీమతి విజయలలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకులాలలో ప్రవేశాల కొరకై నిజామాబాద్ జిల్లాలోని 23 కేంద్రాలలో మొత్తం 8901 విద్యార్థులు పరీక్షకు హాజరు కాబోతున్నారని, తేదీ 22.02.26న ఆదివారం రోజున 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని వెల్లడించారు, ఈ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు తేదీ 12.02.2026 నుండి తేదీ 22.02.2026న ఉదయం 9 గంటల వరకు కూడా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగ 492 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడానికి 492 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లను మరియు 47 మంది రెగ్యులర్ స్టాఫ్ ను రూట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఆమె



వివరించారు. పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని విజయలలిత సూచించడం జరిగింది. ఆమె వెంట కల్పన, నవనీత, తదితరులు ఉన్నారు

## గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి.13**

ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించారు సర్పంచ్ సంగీత దిలీప్ ఆధ్వర్యంలో గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామసభల్లో గ్రామ అభివృద్ధి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు ముఖ్యంగా గ్రామములో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతి వార్డులో మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రతి వార్డులో ఉన్న మురికి కాలువను శుభ్రపరచి. పరిశుద్ధాన్ని మెరుగుపరచాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఎడ్ల అంగడి బజార్ కొరకు మాట్లాడమైంది ఎడ్ల అంగడి బజారును పోనీవద్దని గ్రామస్తులు తీర్మానించారు ఉపాధి హామీ అవకాశాలు పెంపు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా గ్రామసభలో చర్చించడం అయింది గ్రామ ప్రజలు సూచనలు అభిప్రాయాలను సర్పంచ్ సంగీత దిలీప్ ఆత్మీయంగా విన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ సింగోటం కరోబార్ శ్రీను ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ గణేష్ బాబూలాల్. గూగుల్ త్ సుధారాణి. రాథోడ్ మమత. జరుపుల బుజ్జి గ్రామ కమిటీ మెంబర్లు తాజుద్దీన్ పాషా హబీబు. పాశం చిన నర్సింలు. అనిల్ బాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## పీసీసీని కలిసిన కాంగ్రెస్ విజేతలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13**

భీంగల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ ల ఆధ్వర్యంలో పీసీసీ ని నూతన కౌన్సిలర్ సభ్యులు కలిశారు. విజయం సాధించిన కౌన్సిలర్ లకు పీసీసీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్మి విజయం అందించిన భీంగల్ పట్టణ ప్రజలకు పీసీసీ ధన్యవాదములు తెలిపారు. పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా పీసీసీ పేర్కొన్నారు. నూతన కౌన్సిలర్లు సంటి లత, ఆరెపల్లి శ్రీజ, పర్శ కుశలత, తోట సతీష్, బోదిరే నాగమణి, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్ లతో పాటు పార్టీ మండల అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు ఉన్నారు.

## శశాంక్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ బి తండాలో వాలీబాల్ పోటీలు



**దర్పల్లి: ఫిబ్రవరి/13 (ప్రజా జ్యోతి)**

దర్పల్లి మండల ఎస్ బి తండాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలా వాలీబాల్ టోర్నమెంట్, హంసర్ నాయక్ ఆధ్వర్యంలో శశాంక్ ఫౌండేషన్ డాక్టర్ మోతిలాల్ సహకారంతో నిర్వహించారు ఈ రోజు ముగింపు ఉత్సవాలలో మోతిలాల్ డాక్టర్ పాల్గొని గెలిచిన టీమ్మ లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మోతిలాల్ నాయక్ ను తండావాసులు చాలువాతో ఘనంగా సన్మానించారు ఈ ఆటల పోటీలలో 24 జట్లు పాల్గొన్నాయిఈ పోటీల్లో మైలారం, పడకల్ తండా జట్లు ఫైనల్ కు చేరాయి తుదిపోరు లో మైలారం జట్టు విజేతగా నిలిచింది విజేతలకు శశాంక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కేతావత్ మోతిలాల్ నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలు అభివృద్ధి చెందాలని ఇలాంటి టోర్నమెంట్లు ఇంకా నిర్వహించి మనుషుల మధ్యలో దూరాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు మానసిక ఉల్లాసం కొరకే క్రీడలు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది వ్యక్తి దృఢంగా తయారవుతారు ఆ వ్యక్తి దృఢంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో డా" కేతావత్ మోతిలాల్, పాండు, సర్పంచ్ రమేష్ నాయక్ ,బాలు, హంసర్ నాయక్, దుబ్బాక మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, తాండ యువత తదితరులు పాల్గొన్నారు

## భీంగల్ లో కొనసాగిన కాంగ్రెస్ హవా

**భీంగల్: ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి**

భీంగల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 11 వరకు సాగింది. కాంగ్రెస్ పార్టీ 1 వార్డు ఆరెపల్లి శ్రీజ, రెండో వార్డు పర్శ కుశలత, మూడో వార్డు తోట సతీష్, 6 వ వార్డు బోదిరే నాగమణి, ఎడో వార్డు అంజుమ్ అలీ, ఎనిమిది సందీప్, పది సంటి లత, 11 సంగ్యా నాయక్ గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి 4 వ వార్డు గున్నాల లక్ష్మి, ఐదో వార్డు బోదిరే లావణ్య, తొమ్మిదో వార్డు నీలం రవి, 12 వ వార్డు మల్లెల అనుపమ విజయం సాధించినట్టు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ 8 స్థానాలు, బీఆర్ఎస్ 4 స్థానాలు కైవసం చేసుకున్నాయి.